www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 317 | పేజీలు : 5 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | శనివారం 27-07-2024

MHR TV

www. mhrtv.com

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించం

పాకిస్థాన్ దుష్ట ప్రణాళికలు ఎప్పటికీ ఫలించవు

దేశం కోసం చేసిన ప్రాణత్యాగాలు అజరామరం

370ని రద్దు చేసి ఆగస్టు 5 నాటికి ఐదేళ్లు పూర్తి

జమ్మూ కశ్మీర్ కొత్త భవిష్యత్తుపై కలలు కంటోంది

ప్రధానమంత్రి నరేంద్రమోదీ

కార్గిల్ విజయ్ దివస్ లో అమరవీరులకు నివాళి

దేశవ్యాప్తంగా స్మరించుకున్న ప్రజలు

| 2



లడఖ్ లోని వార్ మెమోరియల్ వద్ద కార్గిల్ అమర జవాన్లకు నివాళులర్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ

విలేకరులు కావలెను

ప్రజాస్వరం

పదిహేడు సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో విశిష్ట సేవలందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజాస్వరం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్ చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

సెల్ : 800 860 9999



- కొత్త ఆశలు రేకెత్తిస్తున్న రాష్ట్ర బడ్జెట్
- ట్రిబుల్ ఆర్, మూసీ డెవలప్ మెంట్, మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్
- కొత్త పుంతలు తొక్కనున్న రియల్ రంగం
- ఇప్పటికే ఓఆర్ఆర్ చుట్టూ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు
- రీజినల్ రింగ్ రోడ్డుతో మరిన్ని ప్రాంతాలకు అభివృద్ధి విస్తరణ
- అవసరమైన భూమిని సేకరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన
- పెరగనున్న భూముల ధరలు
- కొత్త వెంచర్ల ఏర్పాటుకు రియల్ వ్యాపారుల ప్రణాళికలు
- విక్రయాలు పుంజుకునే అవకాశం



## త్రిబుల్ ఆర్ ఖరారు
# రియల్ జోరు

"రాష్ట్ర బడ్జెట్ రియల్ రంగానికి నూతన జవసత్వాలు ఇచ్చింది. హైదరాబాద్ అభివదికి ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు కేటాయించడంతో గత కొద్ది కాలంగా సబుగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకోనుంది. ప్రధానంగా త్రిబుల్ ఆర్ పై క్లారిటీ ఇవ్వడంతో భవిష్యత్తు మరింత ఆశాజనంగా కనిపిస్తుంది."

హైదరాబాద్, జూలై 26, (ప్రజాస్వరం) : హైదరాబాద్ అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. చారిత్రక నగరం ఇప్పటికే ఐకాన్ గా గుర్తింపు సంపాదించింది. హైదరాబాద్ చుట్టు పక్కల అభివృద్ధి అనూహ్యంగా జరుగుతున్నది. ఈ క్రమంలోనే దేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేనంతగా రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోతున్నది. నగరం నుంచి 100 కి.మీ. మేర వ్యాపారం జోరుగా సాగుతున్నది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో రియల్ కు మరింత జవసత్వాలు నింపేటట్లుగా ఉంది. ప్రధానంగా రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ డెవలప్ మెంట్, మెట్రో రైలు విస్తరణ వంటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుతో సామాన్యులతో పాటు రియల్ వ్యాపారుల్లో ఆశలు రేకెత్తించాయి.

హైడ్రాకి రూ.200 కోట్లు, ఎయిర్ పోర్టు వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, పాత నగరానికి మెట్రో విస్తరణకు రూ.500 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్ పోర్టు సిస్టం కోసం రూ.50 కోట్లు, మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కోసం రూ.1500 కోట్లు ప్రతిపాదించారు. రియల్ ఎస్టేట్ రంగానికి అవసరమైన అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని స్పష్టమైంది. స్కిల్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ, 17 వివిధ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించే సర్టిఫికెట్ కోర్సులను ప్రవేశపెడుతున్నది. ఈ యూనివర్సిటీ రంగారెడ్డి జిల్లాలోనే ఏర్పాటు చేయనుండడంతో ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో మరిన్ని ప్రాజెక్టులకు అవకాశం లభించింది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం హైదరాబాద్ కి మణిహారం. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ పలు ప్రాంతాలను అనుసంధానం చేయడంతో హైదరాబాద్ నగరాభివృద్ధి మరింత వేగవంతమైంది. ఇలాంటి ఫలితాలను రాష్ట్రంలో మరిన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు రీజనల్ మిగతా 2 లో..



పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి

## నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పించాం

- మరో 90 రోజుల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ
- ఖాళీలు పరిశీలించి ఎప్పటికప్పుడు నియామకాలు చేపడతాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి | 2
- రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఫైర్ మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు హాజరు



## కోకాపేటకు మెట్రో

రెండో దశలో పెరిగిన దూరం, అంచనాలు

రాయదుర్గం నుంచి నియోపోలీస్ వరకు

3.3 కి.మీటర్లు అదనం

నాగోల్ టు శంషాబాద్ వయా ఆరాంఘర్

పెరిగిన మరో 5 కి.మీటర్లు

బడ్జెట్ లో ఆర్థిక మంత్రి భట్టి క్లారిటీ

**హైదరాబాద్ జూలై 26, (ప్రజాస్వరం) :** నగరంలో మెట్రో రైలు రెండో దశ, దూరం అంచనాలు పెంచారు. రెండో దశలో ప్రభుత్వం ప్రతిపాదనలను సమీక్షించి కొత్త ప్రతిపాదనలను రూపొందించినట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. మొదట రాయదుర్గం నుంచి విప్రో కూడలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లోని యూఎస్ కాన్సులేట్ వరకు 8 కిమీ. దూరాన్ని ప్రతిపాదించారు. అయితే ఇప్పుడు దీనిని కోకాపేటలోని నియోపోలిస్ వరకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మరో 3.3 కిమీ. పెరిగింది. దాంతోపాటు అంచనాలు కూడా పెరిగాయి. నాగోలు, ఎల్బీనగర్, చాంద్రాయణ గుట్ట, మైలార్ దేవ్ పల్లి కూడలి నుంచి జల్ పల్లి మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు మిగతా 2 లో..



## బీజేపీలో.. బీఆర్ఎస్ విలీనం

- మా వద్ద పక్కా సమాచారం
- కేంద్రం బడ్జెట్ లో నిధులివ్వకున్నా కేసీఆర్ నోరెత్తలేదు
- ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తాం
- మంత్రి కోమటి రెడ్డి | 2

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు

కరువును తరిమికొట్టేందుకే నిర్మించాం

చిన్న సమస్యను కాంగ్రెస్ భూతద్దంలో చూపిస్తున్నది

నీటిని వెంటనే లిఫ్ట్ చేయాలి | 2

అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా నిర్ణయం తీసుకోవాలి

ప్రభుత్వానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డెడ్ లైన్



మేడిగడ్డ బ్యారేజ్ ను పరిశీలించిన అనంతరం జై తెలంగాణ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

## కేసీఆర్‌ను బద్నాం చేయొద్దు

# బీఆర్ఎస్‌ను ప్రజలే చీల్చిచెండాడిండ్రు

- పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా ఇచ్చిండ్రు
- రాజ్యాంగమంటే కేసీఆర్‌కు గౌరవం లేదు
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ జూలై 26, (ప్రజాస్వరం):** కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని ఇంకా జీర్ణించుకోలేకపోతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల కిస్తీలు, వడ్డీలకే రూ. 48,331 కోట్లు చెల్లించాల్సి వస్తుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాస్తవిక బడ్జెట్ ను ప్రవేశపెట్టాం. బడ్జెట్ను చీల్చి చెండాడుతామంటూ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు చేసిన వ్యాఖ్యలపై ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చీల్చి చెండాడితేనే అధికారం కోల్పోయారని, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క పార్లమెంట్ స్థానంలో గెలవలేక గుండుసున్నాకే పరిమితమయ్యారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని, ప్రతిపక్ష నాయకుడిగా ఉండి కూడా ఆరు మాసాలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాలేదని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అంటే కేసీఆర్ కు గౌరవం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడాన్ని కేసీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. వాస్తవ ఆదాయ పరిస్థితులకు అనుగుణంగా గత కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడూ బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, ఆదాయం, ఖర్చులు రెండూ ఎక్కువ చూపించి ప్రజలను మోసం చేసిందని.. అది గ్యాస్, ట్రాష్ బడ్జెట్ కాదా? అని కేసీఆర్ ను నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టిందని, వ్యవసాయం రంగం అభివృద్ధి, రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేటాయింపులు జరిపామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు కుప్పలుగా పెరిగాయని, కిస్తీలు, వడ్డీలకే రూ. 48,331 కోట్లు చెల్లించాల్సి వస్తుందని, ప్రస్తుత బడ్జెట్ లో అప్పుల కిస్తీలు, వడ్డీలకే 16.59 శాతం పోతుందని, ఇది మొత్తం బడ్జెట్ లో ఇది 17 శాతమని, నెల వారీగా రూ. 4,027 కోట్ల రుణ భారాన్ని చెల్లిస్తున్నామని, అప్పులు తీర్చడానికి కొత్తగా అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేదని, సబ్సిడీల ఊసే లేదని, పంటల బీమాను ఎత్తేశారని, దొంగే దొంగ అన్నట్లు ఉందని కేసీఆర్ తీరును దుయ్యబట్టారు.

ఈ బడ్జెట్ లో వరికి బోనస్, రైతులతో పాటు కౌలు రైతులకు రైతు భరోసా, భూమి లేని రైతు కూలీలకు ఏటా రూ. 12 వేల సాయానికి కేటాయింపులు చేశామన్నారు. ఇది వ్యవసాయం, రైతులు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని చెప్పారు. ఎన్నికల సమయంలో దళితబంధు లాంటి పథకాలను తెచ్చి ప్రజలను మభ్యపెట్టారని, గతంలో మీరు దళితబంధుకు రూ. 17,700 కోట్లు కేటాయించి ఒక్క రూపాయి విడుదల చేయలేదని,ఇప్పుడు దళితబంధు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఇకనైనా తప్పుడుఆరోపణలు మనుకొని, ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని, శాసన సభను అవమానించే పనులు మానుకోవాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, రాజేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న శ్రీశైలం

**కర్నూలు, జూలై 26 (ప్రజాస్వరం):** శ్రీశైలం రిజర్వాయర్ కి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. కృష్ణానది ఎగువ ప్రాంతాలలో వర్షాల కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. గడిచిన వారం 10రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే ఆల్మట్టి నారాయణపూర్ జూరాల ప్రాజెక్టులు నిండిపోయి.. శ్రీశైలానికి నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం రిజర్వాయర్ 215 టీఎంసీలకుగాను ఇప్పటికే వంద టీఎంసీలకు చేరింది. వరద నీరు కారణంగా రోజుకు 20 టీఎంసీలు వరకు వరదనీరు వచ్చి చేరుతోంది. మరోవారం రోజుల్లో రిజర్వాయర్ నిండటం ఖాయంగా కనిపిస్తోంది. తుంగభద్ర డ్యామ్ 28 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. రెండు రోజుల్లో కర్నూలు మీదుగా శ్రీశైలం చేరనుంది. అటు కృష్ణ, ఇటు తుంగభద్ర నదుల వరద ప్రవాహం శ్రీశైలం చేరుతుండటంతో తాగు, సాగు, విద్యుత్ కష్టాలు తీరుతాయని రైతులు భావిస్తున్నారు.

# ఉగ్రవాదాన్ని ఉపేక్షించం

- పాకిస్థాన్ దుష్ట ప్రణాళికలు ఎప్పటికీ ఫలించవు
- దేశం కోసం చేసిన ప్రాణత్యాగాలు అజరామరం
- ఆగస్టు 5 నాటికి 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తి
- జమ్మూ కశ్మీర్ కొత్త భవిష్యత్తుపై కలలు కంటోంది
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- కార్గిల్ విజయ్ దివస్ లో అమరవీరులకు నివాళి

న్యూఢిల్లీ, జూలై 26 : కార్గిల్.. ప్రతి భారతీయుడి గుండెల నిండా చెరగని ముద్ర వేసిన పేరు. సరిహద్దులను దాటుకుని అక్రమంగా మనదేశంలోకి చొరబడ్డ పాకిస్తాన్ సైన్యాన్ని, మిలిటెంట్లను భారతీయ జవాన్లు తరిమి కొట్టిన ప్రాంతం అది. కార్గిల్‌ను విడిపించుకునే క్రమంలో యుద్ధం చేసింది భారత్. ఈ క్రమంలో 500 మందికి పైగా యుద్ధ వీరులను కోల్పోయిన ప్రదేశం అది.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంకేంద్ర పాలిత ప్రాంతం లడఖ్‌లోని ద్రాస్‌కు చేరుకున్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధాని మోదీ వార్ మెమోరియల్ వద్దకు చేరుకుని పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో అమరులైన జవాన్లకు ఘన నివాళులర్పించారు. కార్గిల్ నుంచి పాకిస్థాన్ దుష్ట ప్రణాళికలు ఎప్పటికీ ఫలించవని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. 1999 యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయానికి గుర్తుగా నేడు దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్ జరుపుకుంటున్నాం.లడఖ్‌లోని షింకున్ లా టన్నెల్ ప్రాజెక్టును ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ లేహ్‌కు అన్ని ప్రాంతాలను కనెక్టివిటీని అందిస్తుంది. ఇది పూర్తయితే, ఇది ప్రపంచంలోనే ఎత్తైన సొరంగం అవుతుంది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం లడఖ్‌పై ఎక్కువ దృష్టి సారించింది. ఇక్కడ అనేక ప్రధాన రహదారులకు మరమ్మతులు చేసి కొత్త రోడ్లు, వంతెనలు నిర్మించారు. కార్గిల్‌లో అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

దేశం కోసం చేసిన త్యాగాలు అజరామరమని కార్గిల్ విజయ్ దివస్ చెబుతోందన్నారు. రోజులు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలు కూడా గడిచిపోతున్నాయి. దేశాన్ని రక్షించడానికి తమ ప్రాణాలను పణంగా పెట్టిన ప్రజలు మనం యుద్ధంలో గెలవడమే కాదు, సత్యం, సంయమనం, శక్తికి అద్భుతమైన ఉదాహరణని చ్చామన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో ఒక సాధారణ పౌరుడిలా సైనికుల మధ్య ఉండడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు ప్రధాని మోదీ. ఈరోజు మళ్లీ కార్గిల్ భూమిపైకి వచ్చినప్పుడు ఆ జ్ఞాపకాలు మదిలో మెదలడం సహజం. మన బలగాలు ఇంత కష్టతరమైన యుద్ధాన్ని ఎలా నిర్వహించాయి, మాతృభూమిని రక్షించడానికి అత్యున్నత త్యాగం చేసిన అమరవీరులకు వందనం చేస్తున్నాను అంటూ ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. మరో వైపు పాకిస్థాన్‌పై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కార్గిల్‌లో యుద్ధంలో విజయం సాధించడమే కాదు, సత్యం, సంయమనం, బలాన్ని అద్భుతంగా ప్రదర్శించామన్నారు. ఆ సమయంలో భారతదేశం శాంతి కోసం ప్రయత్నిస్తోంది. దానికి ప్రతిగా పాకిస్తాన్ తన వక్రబుద్ధి చూపించింది. కానీ నిజం ముందు అబద్ధం, బీభత్సం ఓడిపోయాయన్నారు. పాకిస్థాన్ గతంలో చేసిన అన్ని నీచ ప్రయత్నాలలో విఫలమైంది. వక్ర బుద్ధి మార్చుకోని పాకిస్తాన్ దాని చరిత్ర నుంచి ఏమీ నేర్చుకోలేక పోయింది. టెర్రర్ మాస్టర్లు నేరుగా వినగలిగే ప్రదేశం నుంచి మాట్లాడుతున్నా.. ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని, వారి దుర్మార్గపు ఉద్దేశాలు ఎప్పుడూ ఫలించవని, మన సైనికులు పూర్తి శక్తితో ఉగ్రవాదాన్ని అణిచి వేస్తారని, శత్రువులకు తగిన సమాధానం ఇస్తారని ఈ ఉగ్రవాద పోషకులను హెచ్చరించారు. ఆగస్టు 5వ తేదీకి ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు పూర్తవుతుందని ప్రధాని మోదీ అన్నారు. జమ్మూ కాశ్మీర్ నేడు కొత్త భవిష్యత్తు గురించి, పెద్ద కలల గురించి ఆలోచిస్తుందన్నారు. జి-20 వంటి గ్లోబల్ సమ్మిట్ ముఖ్యమైన సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడానికి జమ్మూ కాశ్మీర్ గుర్తింపు పొందింది. జమ్మూ కాశ్మీర్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు పర్యాటక రంగం కూడా పెరుగుతోంది. లడఖ్ అభివృద్ధికి సంబంధించి, ఈ రోజు లడఖ్ లో కూడా కొత్త అభివృద్ధి ప్రవాహం సృష్టించబడిందని ప్రధాని మోదీ అన్నారు. శింకున్ లా టన్నెల్ నిర్మాణ పనులు ఈరోజు ప్రారంభమయ్యాయి. దీని ద్వారా, లడఖ్ ఏడాది పొడవునా, ప్రతి సీజన్‌లో దేశంతో అనుసంధానించబడి ఉంటుంది. ఈ సొరంగం లడఖ్ అభివృద్ధి మరియు మెరుగైన భవిష్యత్తు కోసం కొత్త అవకాశాలకు కొత్త మార్గాలను తెరుస్తుందని తెలిపారు.



లడఖ్ లో అమరవీరులకు నివాళులర్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ

# కేసీఆర్‌ను బద్నాం చేయొద్దు

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు**
**వెంటనే నీటిని లిఫ్ట్ చేయాలి**
**అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి**
**మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



మేడిగడ్డ బ్యారేజ్ ను పరిశీలిస్తున్న కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు

**కరీంనగర్, జూలై 26, (ప్రజాస్వరం) :** రాజకీయాలకోసం ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని, రాజకీయ కక్షతో కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతో కాళేశ్వరం పంపులను ఆన్ చేయడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి పంప్ హౌజ్, లక్ష్మి బ్యారాజ్ ను కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా ప్రాజెక్టు పూర్తిచేశామన్నారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దనే సంకల్పంతో ప్రాజెక్టు నిర్మించామని తెలిపారు. రెండు జీవనదుల నుంచి నీటిని తీసుకోవాలని బహుళార్థక ప్రాజెక్టు నిర్మించాం. లోయర్, మిడ్ మానేరులో, శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టుల్లో తక్కువ నీటినిల్వ ఉన్నాయని, బాబ్లీ ప్రాజెక్టు నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేదని పేర్కొన్నారు. లక్ష్మీ పంప్ హౌజ్ నుంచి నీళ్లు ఎత్తిపోయాలని అధికారులను అడిగామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న ఘటనను భూతద్దంలోపెట్టి చూస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం చేయకుండా నీళ్లు అందించాలని కోరుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ కోరారు.10లక్షల క్యూసెక్కుల నీరు కిందకు వెళ్లడం మా కళ్లారా చూశాం. కానీ, పైనఉన్న ప్రాజెక్టులు నీళ్లులేక చూసి బాధపడుతున్నాం. ప్రభుత్వానికి వాడుకునే తెలివి లేదు. 17 పంపులు పని చేస్తున్నాయి. రాజకీయ పరమైన నిర్ణయం లేకపోవడంవల్ల అధికారులు ఏమీ చేయలేకపోతున్నారు. కేసీఆర్ ను బద్నాం చేయాలనే పంపులు నడపడం లేదు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం. నాలుగున్నరేళ్ల అభివృద్ధికోసం పాటుపడుదామని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టులకు వేరే మార్గం ద్వారా నీళ్లువచ్చే పరిస్థితి లేదు. ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. నీటిని లిఫ్ట్ చేయాలని కేటీఆర్ కోరారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు ప్రభుత్వానికి గడువు ఇస్తున్నాం. అసెంబ్లీలో నిలదీస్తాం. ఆగష్టు 2వ తేదీ తర్వాత 50వేల మంది రైతులతో కలిసి వెళ్లి మేమే పంపులు ఆన్ చేస్తామని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పించాం

- మరో 90 రోజుల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఫైర్‌మెన్ పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరు

**రంగారెడ్డి జిల్లా జూలై 26 (ప్రజాస్వరం):** మరో 90 రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఫైర్ మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఫైర్ మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60 వేలకు పైగా ఉద్యోగాలు అందించి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామని, ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ ముందుకెళతామన్నారు. ఏ ఆకాంక్షతో యువత తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారో.. ఆ ఆకాంక్షను గత ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేసిందన్నారు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నా. ఈ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళుతుంది. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్ లో అత్యధిక నిధులు కేటాయించాం. ప్రజా ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా విద్య, వైద్యానికి బడ్జెట్ లో ప్రాధాన్యతనిచ్చామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం అందించి ఉద్యోగులకు ప్రభుత్వంపై విశ్వాసం కల్పించామని చెప్పారు. నిరుద్యోగులకు, విద్యార్థులు మీ సమస్యలను పరిష్కరించేందుకు మీ రేవంతన్నగా మీకు ఎప్పుడూ అండగా ఉంటాడని పేర్కొన్నారు.

**నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లను..**

కేంద్ర బడ్జెట్ లో చూపిన వివక్షకు వ్యతిరేకంగా తాను నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కానని రేవంత్ రెడ్డి శాసన సభలో జులై 24న తీర్మానంపై చర్చ జరిగేప్పుడు తెలిపారు. 'ప్రధాని నరేంద్ర మోదీ నీతి ఆయోగ్ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు. నీతి ఆయోగ్ సమావేశం జులై 27న జరుగనున్నది. తెలంగాణ ముఖ్యమంత్రిగా (నేను) నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాను. తెలంగాణ హక్కులను దెబ్బతీయడం, తెలంగాణకు రావలసిన నిధులను విడుదల చేయకపోవడానికి, తెలంగాణకు ఇవ్వాల్సిన అనుమతులు ఇవ్వకపోవడానికి నిరసనగా ఆ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాను' అని అన్నారు. కేంద్రం పేరుకే సమాఖ్య స్ఫూర్తి గురించి చెప్పుకుంటుందే తప్ప బడ్జెట్ లో తెలంగాణకు చేయాల్సినంత అన్యాయం చేయనే చేసింది అని అసెంబ్లీ తీర్మనాంలో పేర్కొన్నారు.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ, జూలై 26, (ప్రజాస్వరం):** కేసీఆర్ మొదటిసారి అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడారు. కేంద్రం తెలంగాణకు మొండి చెయ్యి చూపిస్తే, కేసీఆర్ నోరు ఎత్తలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ లోనూ కేసీఆర్ కేంద్రం మీద మాట్లాడలేదు అంటే, బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం చర్చలు జరుగుతున్నట్లె కదా. మాకు బీఆర్ఎస్ విలీనం మీద పక్కా సమాచారం ఉంది. కేసీఆర్ చేసిన అప్పులకే.. 42 వేల కోట్లు కడుతున్నం. రాష్ట్ర విభజన సమ యంలో 75 వేల కోట్లున్న అప్పును.. 7 లక్షల కోట్లు చేశారు. వారంలో లక్షన్నర, ఆగస్టు15 లోపు రెండు లక్షలు రుణమాఫీ చేస్తాం. ఎనిమిది నెలలు ఇంట్లో పడుకున్నావు.. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లోనూ ప్రజలు నిన్ను చీల్చి చెండాడారని అన్నారు. ఏనాడైనా వ్యవసాయ రంగానికి ఇంత బడ్జెట్ పెట్టినవా..! ఆరు గ్యారెంటీలకు 37 వేల కోట్లు నిధులు.. వచ్చే 10 రోజుల్లో బ్రాహ్మణ వెల్లెంల ట్రయల్ రన్. ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేసి తీరుతాం. ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్ లో 80 కోట్లతో 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ నిర్మాణం, ఇండియన్ బిజినెస్ స్కూల్ మోడల్ లో స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్శిటీ, తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం, 30 ఏండ్లలో ఇలాంటి బడ్జెట్ చూడలేదు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు 72 వేల కోట్లు, రుణమాఫీ. ఇది రైతు ప్రభుత్వం. బడ్జెట్ లో దక్షిణ తెలంగాణా ఎక్కువ ప్రాధాన్యతఇచ్చాం. ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతలు సహా సీతారామ ప్రాజెక్టులకు నిధులు. పంచాయతీరాజ్ కు భారీగా నిధులు కేటాయించామన్నారు. కేంద్రం లెక్కల ప్రకారం తెలంగాణలో 16 లక్షల ఇండ్లకు తాగు నీరు లేదు. పదేళ్లు అధికారంలో అన్న కేసీఆర్ దక్షిణ తెలంగాణను మర్చిపోయారని ఎద్దేవా చేశారు. ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని నువ్వు.. మా పార్టీని చీల్చి చెండాడతాననడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

# బావులు, చెరువులు నింపండి

**సీపీఐ మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు**

**హుజూర్ నగర్ రూరల్, జూలై 26 (ప్రజాస్వరం):** తమ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగర్ నుంచి నీటిని విడుదల చేసి బావులు, చెరువులు నింపాలని సీపీఐ మండల కన్వీనర్ కందుల వెంకటేశ్వర్లు అధికారులకు విజప్తి చేశారు. శుక్రవారం అమరవరం గ్రామంలో నిర్వహించిన సీపీఐ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 29వ తేదీన స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఉందని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అమరారం శాఖ కార్యదర్శి పగిడిపాటి సైదిరెడ్డి, గుంజ ఉపేందర్, గుంజ ఎంకన్న, కట్ట రామిరెడ్డి, మద్దుల కృష్ణ, పగిలి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేటకు మెట్రో రైలు

(మొదటి పేజీ తరువాయి)

మొదట 29 కిమీ. ఎయిర్ పోర్ట్ మెట్రో మార్గాన్ని అంచనా వేశారు. అయితే దీనిని 4 కిమీ. పెంచారు. ఇదే కారిడార్ లో మైలార్ దేవ్ పల్లి నుంచి ఆరాంఘర్, కొత్త హైకోర్టు వరకు 5 కిమీ. మెట్రో మార్గాన్ని పెంచారు. రెండో దశలో దీనిని ప్రతిపాదించారు. కాగా నాగోలు, ఎల్బీనగర్, చాంద్రాయణగుట్ట మెట్రో ఇంటర్ చేంజ్ స్టేషన్లను అభివృద్ధి చేయనున్నట్లు తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**రెవెన్యూ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం**



**హైదరాబాద్, జూలై 26 (ప్రజాస్వరం):** ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ లోని సచివాలయంలో ఆ శాఖతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఫైనాన్స్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, ల్యాండ్ అండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సెక్రెటరీ జ్యోతి బుద్ధ ప్రకాశ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూలో 55 మంది ఉగ్రవాదులు

**ఏరివేతకు భారీ ఆపరేషన్**

**శ్రీనగర్, జూలై 26 :** జమ్మూ కశ్మీర్ లో ఉగ్రవాదుల కదలికలు మరోసారి ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం పాక్ లో శిక్షణ పొందిన 55 మంది ఉగ్రవాదులు కశ్మీర్‌లో ఉన్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఉగ్రమూకల భరతం పట్టేందుకు భారత సైన్యం భారీ ఆపరేషన్ కు వ్యూహరచన చేసింది. ఉగ్రవాదుల ఏరివేతకు ఇప్పటికే 500 మంది పారా కమాండోలను రంగంలోకి దింపిన విషయం తెలిసిందే. ఆ ఉగ్రవాదులను హతమార్చడమే లక్ష్యంగా 'ఆపరేషన్ సర్ప్ వినాశ్ 2.0 ను ఇండియన్ ఆర్మీ ప్రారంభించింది. 21 ఏళ్ల తర్వాత కశ్మీర్ లోయలో ఆర్మీ చేపట్టిన అతిపెద్ద ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ఇదే. ప్రధాన మంత్రి కార్యాలయం స్వయంగా ఈ ఆపరేషన్ ను పర్యవేక్షిస్తోం ది. ఈ ఆపరేషన్ లోని ముఖ్య అధికా రులు నేరుగా జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. గడచిన 32 నెలల్లో జమ్మూలోని వివిధ చోట్ల జరిగిన ఉగ్రదాడుల్లో 48 మంది సైనికులు అమరులయ్యారు. ఆయా ఉగ్రదాడులు, వాటి వెనక ఉన్న కీలక ముష్కరుల జాబితాను ఇప్పటికే సిద్ధం చేసిన ఆర్మీ... జవాన్ల త్యాగాలు వృథా కాకూడదన్న ఉద్దేశంతో ఈ భారీ ఆపరేషన్ చేపడుతోంది. అలాగే, తీవ్రవాదులదాడులతో భయం గుప్పిట్లోకి జారుకుంటోన్న సాధారణ పౌరుల్లో ధైర్యం నింపేందుకు ఇప్పటికే ఆర్మీ చర్యలు చేపట్టింది.

కీలక ప్రాంతాల్లో 200 మంది స్నైపర్లు, 500 మంది పారాకమాండోలతో కలిసి దాదాపు 4 వేల అదనపు బలగాలను మోహరించింది. దేశంలోని ఇతర భద్రతా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ భారత సైన్యం ఆర్మీ ఈ ఆపరేషన్‌కు వ్యూహ రచన చేసింది. ఇందులో స్థానికులను కూడా భాగస్వాములను చేయడం చెప్పుకోదగ్గ అంశం. 1995-2003 మధ్య జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఆటకట్టించడంలో కీలక పాత్ర పోషించిన విలేజ్ డిఫెన్స్ గార్డ్స్ ( VDGs) సాయాన్ని కూడా సైన్యం కోరింది. స్థానిక పరిస్థితులు, ఎదురయ్యే సవాళ్ల గురించి వీరికి పూర్తి అవగాహన ఉంటుంది. ఉగ్రవాదుల ఏరివేతతో పాటు వారికి సహకరిస్తోన్న నెట్‌వర్క్ లను కూడా ఈ ఆప రేషన్ ద్వారా నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఉగ్రవాదులకు ఆహారం, ఆయు ధాలు సమకూరుస్తూ, ఆశ్రయం కల్పిస్తూ క్షేత్రస్థాయిలో వారికి సహకరించే నెట్ వర్క్ ను పూర్తిగా నిర్వీర్యం చేయడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశమని ఇండియన్ ఆర్మీ అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ప్రస్తుతానికి ఈ ఆపరేషన్ జమ్మూలోని దోడా, కథువా, ఉధంపూర్, రాజౌరీ, పూంచ్, రియాసీల్లో కొనసాగుతోందని ఆయన చెప్పారు.హిట్ లిస్టులో ఉన్న 55 మంది ఉగ్రవాదులు ఈ ప్రాంతాల్లోనే సంచరిస్తున్నట్టు సమాచారం ఉందన్నారు. జమ్మూ కశ్మీర్ లో ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, జమ్మూను ఉగ్రవాద కేంద్రంగా మార్చాలనుకుంటున్న పాక్ పన్నాగాన్ని భగ్నం చేయాలనే కృతనిశ్చయంతో భారత సైన్యం ఉందని పేర్కొన్నారు.

# ట్రిబుల్ ఆర్ ఖరారు...

(మొదటి పేజీ తరువాయి)

రింగ్ రోడ్డు ఉపయోగపడుతుంది. ఉత్తర భాగంలో 158.6 కి.మీ. పొడవున్న సంగారెడ్డి-తూప్రాన్-గజ్వేల్-చౌటుప్పల్ రోడ్డును, దక్షిణాన 189 కి.మీ.ల పొడవున్న చౌటుప్పల్-షాద్ నగర్-సంగారెడ్డి రోడ్డును జాతీయ రహదారులుగా ప్రకటించడానికి వీలుగా అప్ గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రీజనల్ రింగ్ రోడ్డు హైదరాబాద్ కి ఉత్తర, దక్షిణ ప్రాంతాలను, తూర్పు, పడమర ప్రాంతాలను కలుపుతూ జాతీయ రహదారి నెట్ వర్క్ తో అనుసంధానం చేయనున్నారు. ఎక్స్ ప్రెస్ వే ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని దీని నిర్మాణానికి తగినంత భూమిని సేకరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ మరింత ఊపందుకున్నది. ఇప్పటికే అనేక వెంచర్లు ఈ ఏరియాలో ఉన్నాయి. ఇప్పుడు కొత్త ప్రతిపాదనలతో అమ్మకాలు పుంజుకోనున్నాయని రియల్ ఎస్టేట్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డుకు మధ్య పరిశ్రమలు, వాణిజ్య సేవలు రవాణా పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టులో ఉత్తర ప్రాంత అభివృద్ధికి రూ.13,522 కోట్లు, దక్షిణ ప్రాంతాభివృద్ధికి రూ.12,980 కోట్ల ఖర్చవుతుందని అంచనా. ఈ ఏడాదికి మాత్రం రూ.1,525 కోట్లు ప్రతిపాదించారు. గత కొద్ది సంవత్సరాలుగా ప్రతిపాదిత ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టు పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతున్నది. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం ద్వారా విశ్వాసం పెరిగింది. ఇన్నేండ్లుగా ఈ ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో ఇక రీజనల్ రింగ్ రోడ్డు పట్టాలెక్కుతుందని భరోసా కల్పించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్, వికారాబాద్ అనంతగిరి సర్క్యూట్, ఖమ్మం కనకగిరి, ఆదిలాబాద్ కుంటాల జలపాతం, కొత్తగూడెం కిన్నెరసాని, పాకాల, ఏటూరు నాగారం సర్క్యూట్ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆదాయ వనరులు సమకూర్చుకునే వ్యూహరచన చేస్తున్నది సర్కారు. ఈ ప్రాజెక్టులు ఏ ఏరియాలో చేపడితే ఆ ప్రాంతంలోనూ రియల్ ఎస్టేట్ ఊపందుకోనున్నది.



# మెదక్ బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

## ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



- మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి
- వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టండి
- మెదక్ ఆర్డీవో రమాదేవి



**మెదక్, జులై 26 (ప్రజా స్వరం) :**

ఆర్టీసీ బస్టాండ్‌లను పరిశుభ్రంగా ఉంచాలని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రం బస్టాండ్‌ను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు ఆర్డీవో రమాదేవి, మెదక్ తహశీల్దార్ శ్రీనివాస్, డిపో మేనేజర్ సురేఖతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ప్రయాణికులను బస్టాండ్‌లో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు గల అసౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ బస్టాండ్ ఏరియా అంతా పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. బస్టాండ్ ఏరియాలో నీరు నిల్వకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. బస్టాండ్ ఏరియాలో ఉన్న కిరణా షాప్‌లో సరసమైన ధరలకే వస్తువులను విక్రయించాలని, ఒకవేళ అధిక ధరకు వస్తువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్

- వ్యవసాయం రంగానికి రూ.72వేల కోట్లు
- ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల్లోనే నిజాం షుగర్స్‌పై కమిటీ ఏర్పాటు
- మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పబ్బతి ప్రభాకర్ రెడ్డి

**మెదక్, జులై 26 (ప్రజా స్వరం) :**

రైతు సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ బడ్జెట్ కేటాయింపులు చేసిందని కిసాన్ సెల్ మెదక్ జిల్లా పబ్బతి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతన్నలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ నిలబడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రవేశపెట్టిన మెనిఫెస్టోను ఖచ్చితంగా అమలు చేస్తుందని, అందులో భాగంగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ప్రారంభించిందన్నారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు విషయంలో పెద్ద ఎత్తున రైతులకు 70 వేల కోట్ల నిధులు కేటాయించి కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం అని మరొక సారి రుజువు చేసుకుందన్నారు. మెదక్ జిల్లా రైతాంగం తరుపున కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఊకదింపుడు ఉపన్యాసాలు మానుకోవాలని సూచించారు. పదేండ్లుగా మీరు పది మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి మీరు తెచ్చింది ఏమైనా ఉందా అని నిలదీశారు. బీజేపీతో బీఆర్ఎస్ పార్టీ చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నది వాస్తవం కాదా అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హపజీ మోల్సాబ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పేరూర్ శంకర్, నాగిరెడ్డి, ముజీబ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ మండల అధ్యక్ష పదవికి

# పోటీలో ఉంటా..

- రాజశేఖర్‌రెడ్డి



**గజ్వేల్ జులై 26 (ప్రజా స్వరం) :**

త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నికల్లో తాను పోటీలో ఉంటానని కాంగ్రెస్ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొద్దిరోజుల్లో గజ్వేల్ మండల అధ్యక్ష పదవికి ఎన్నిక జరగనుందని, ఆ పోటీలో బలమైన ప్రతిగా పోటీలో ఉన్నట్లు తాను తెలిపారు. తనతోపాటు మరో ఆరుగురు ఉన్నారని, పార్టీ శ్రేణుల పూర్తి మద్దతు తనకే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తన గెలుపు ఖాయమని తనను గెలిపించడమే మా కార్యకర్తలు బాధ్యత పెట్టుకున్నారన్నారు. ప్రతిరోజు ప్రజలకు ఏదో ఒక రకంగా అందుబాటులో ఉంటూ సేవా లభించడమే సంతోషం కలిగిస్తుందన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలను పట్టించుకోకపోవడంతో కేసీఆర్‌పై పోరాటం చేయాలని లక్ష్యంతో ముందుకు సాగానని, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ కార్యకర్తగా ప్రజల మధ్యకు వెళ్లానన్నారు. అదే స్థాయిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు.



# వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి

**రామాయంపేట, (ప్రజా సర్వం) :**

వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి సూచించారు. శుక్రవారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియల గ్రామంలో శుభ్రత పరిశుభ్రదత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా లాంటి అంటూ వ్యాధులు ప్రభావితం కాకుండా శుభ్రత పాటించాలన్నారు. ఇంటింటి దగ్గర వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కాచి వడబోసిన నీరునే తాగాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు చంద్రకళ, సరళ, రాణి, అంగన్‌వాడీ కార్యకర్త బాలమణి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఈత మొక్కలను సంరక్షించాలి

## రామయంపేట ఎక్సైజ్ సీఐ రాణి

**వెల్దుర్తి, జూలై 26 (ప్రజాస్వరం) :**

ఈత మొక్కలను సంరక్షించాలని, వాటి ద్వారా వచ్చే స్వచ్ఛమైన కల్లోతోనే గౌడ కులస్తులకు ఉపాధి దొరుకుతుందని రామయంపేట ఎక్సైజ్ సీఐ రాణి అన్నారు. శుక్రవారం వెల్దుర్తిలో 75 వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక కుడిచెరువు కట్టపై ఈత వనాలను నాటారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తే రాబోవు అన్ని తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ విజయ్‌కుమార్ మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ కృష్ణగౌడ్, సంఘం సభ్యులు, కానిస్టేబుల్ దుర్గారెడ్డి, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, ఎంపీడీవో ఇన్‌చార్జి విగ్నేశ్వర, ఏపీవో రాజు తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకం



## మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

### హైదరాబాద్ అభివృద్ధికి పెద్దపీట
### కేంద్రం ఒంటెద్దు పోకడ పోతోంది
### బడ్జెట్‌లో నిధులిస్తే బాగుండేది

**మేడ్చల్, జూలై 26, (ప్రజా స్వరం) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజామోదయోగ్యాంగా ఉందని, అన్ని వర్గాలను ఒప్పించదగ్గ బుడ్జెట్‌గా చెప్పొచ్చని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కాపాడాలని కుంటలు, చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చేపట్టే చర్యల్లో భాగంగా హైడ్రా అనే సంస్థ ఏర్పాటు చేయడం, అందులో సంబంధిత అన్ని శాఖలను అనుసంధానం చేయడంతో పాటు బడ్జెట్‌లో కూడా రూ.200 కోట్లు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. హైదరాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నాడని, అందుకు రూ.10వేల కోట్లు కేటాయించడమే నిదర్శనమన్నారు. నగర అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయడమే కాకుండా, అందుకు ప్రత్యేకంగా సరైన అధికారుల నియామకం కూడా జరుగుతుందన్నారు.

### కేంద్ర బడ్జెట్‌లో నిధులు మంజూరు చేస్తే బాగుండేది..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణాకు పెద్దపీట వేస్తూ రాష్ట్రానికి నిధులు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. 8 మంది ఎంపీలున్నా తెలంగాణకు కొన్ని కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాల్సి ఉండేనన్నారు. కేంద్రం ఒంటెద్దు పోకడగా పోతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఆయా శాఖల మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి మంత్రి కలుస్తూ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా.. వారు పట్టించుకోక పోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు వెల్లడించారు. అన్ని రాష్ట్రాలకు నిధులు ఇచ్చినట్లు తెలంగాణాకు కుడా కొన్ని ఇచ్చి ఉంటే మరింత బాగుండేదన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కలిసి వున్నా ఏమి ప్రయోజనం లేదని అన్నట్లు అర్థమవుతుందన్నారు.

### తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు..

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించడం అభినందనీయన్నారు. అందుకు అవసరమైన నిధులు బడ్జెట్‌లో కేటాయించడం కూడా గొప్ప విషయమన్నారు. అర్హులైన వారికి రూ.5 లక్షలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 6 లక్షల రూపాయలు ఇవ్వడం పట్ల ప్రజల నుంచి హర్షా తిరేకాలు వినిపిస్తున్నాయన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసిన బుడ్జెట్ ప్రవేశపెట్టిన ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్ర మార్కకు, అందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, సహచర మంత్రి వర్గానికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.



## ఫలహారం బండి ఊరేగింపు

**వికారాబాద్, జూలై 26(ప్రజాస్వరం) :**
వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో శుక్రవారం పోచమ్మ తల్లికి బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా తెలుగు మధుసూదన్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, యువ నాయకులు డాక్టర్ రితిక్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు.

## రైస్ మిల్లింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి



**వికారాబాద్, జూలై 26 (ప్రజాస్వరం):**
కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీనీ సకాలంలో నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యానాయక్ ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ మండలం వెంకట రమణ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ (ఖరీఫ్) 202324కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (ఎఫ్.సి.ఐ) మిగిలిన వాటిని రోజువారీగా, వారం వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి ఆగస్టు 15లోగా మిల్లర్‌లు డెలివరీ చేయాలని ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరపరాల మేనేజర్ డీఎం (సీఎస్), డీటీ (ఎన్ఫోర్స్మెంట్స్) నిరంతర పర్యవేక్షణ జరిపి త్వరితగతిన సీఎంఆర్ టార్గెట్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సీఎంఆర్ మొదలుపెట్టని రైస్ మిల్లర్లు త్వరగా ఎఫ్‌సీఐకీ డెలివరీ చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎంసీఎస్ సుగుణబాయి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




**తాండూరు, జూలై 26 (ప్రజాస్వరం) :**
సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్ అన్నారు. వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తాండూర్ మున్సిపల్ కార్యాలయం అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా నిల్వ ఉండే మరుగు నీటి వల్ల దోమలు, విషజీవులు ఉత్పన్నమై అంటూ వ్యాధులు ప్రబలుతాయన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు అధిక శ్రద్ధ చూపాలని కోరారు. ఇళ్ళ ముందు చెత్తాచెదారం, మురుగునీటి గుంటలు వంటివి ఉంటే వాటిని శుభ్రపరచుకోవాలన్నారు. తాగునీటి నిల్వ ఉంచుకునే పరికరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా తాండూర్ పట్టణంలో దోమల నివారణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



## విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

- ఏసీపీ వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్

**మేడ్చల్, జులై 26 (ప్రజా స్వరం) :**
విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఏసీపీ వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పాపారాయ విద్యానికేతన్ పాఠశాలలో ఇన్వెస్టర్ సెరమణి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథులుగా ఏసీపీ వెంకట్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ హనుమాన్‌గౌడ్ హాజరయ్యారు. అనంతరం పాఠశాల యాజమాన్యం నిర్వహించిన స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కౌన్సిల్ సభ్యులను ఎంపిక చేసి విద్యార్థుల నాయకులచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఏసీపీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. పెద్దలపట్ల, తల్లిదండ్రుల పట్ల గౌరవం ఉండాలని, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి నిలబెట్టాలన్నారు. ఏ రోజు చదువును అదే రోజు చదవాలని, సమయం ఉంది కదా తర్వాత చదువుతానులే అని అనుకోవద్దన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరు బండి నడప రాదని, అలా ఎవరైనా వాహనాన్ని నడిపి ఏదైనా ప్రమాదం చేసినట్లయితే మైనర్లకు మూడు సంవత్సరాలు, వాహన యజమానులకు 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌రెడ్డి, నర్సింహులుగౌడ్, ఆంజనేయులు, ఎస్కేమ్ పాఠశాల రెస్పాండెంట్ లవకుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అప్రమత్తతోనే అడ్డుకట్ట

**తాండూరు, జూలై 26 (ప్రజా స్వరం) :**
అప్రమత్తంగా వ్యవహరిస్తేనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బక్కన్న తెలిపారు. శుక్రవారం తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలో ఎస్ఐ గిరి ఆదేశాల మేరకు ఏఎస్ఐ బక్కన్న, పోలీస్ కానిస్టేబుల్స్ సంతోష్ కుమార్, మురళీ, భీంరెడ్డిలు సైబర్ నేరాల పట్ల మహిళలకు, యువకులకు, వృద్ధులకు, వికలాంగులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ బక్కన్న మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ చెప్పాలని అడిగితే చెప్పకూడదన్నారు. సైబర్ నేరలతో డబ్బులు పోగొట్టుకున్న బాధితులు వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసే డబ్బులు వెనక్కి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. చుట్టుపక్కల అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం



- రాయలపూర్ మాజీ సర్పంచ్ నర్మదాగోపాల్‌రెడ్డి

**మేడ్చల్, జులై 26 (ప్రజా స్వరం) :**
సామాన్య ప్రజలకు మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని మేడ్చల్ మండలంలోని రాయలపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మెట్టు నర్మదాగోపాల్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం రాయలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ నర్మదాగోపాల్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరై, పంచాయతీ కార్యదర్శి స్వరూపతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 100 మందికిపైగా బీపీ, షుగర్ పరీక్షలతో పాటు కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశామన్నారు. అనారోగ్య సమస్యలు తీవ్రతరంగా ఉండి ఎవరికైనా రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు కొన్ని రకాల ఆపరేషన్లు అవసరమైన వారిని డాక్టర్లు ఎంపిక చేసి వారికి ఉచిత వైద్య శిబిరం కార్డు అందజేశారు. ఆ కార్డు ద్వారా ఆస్పత్రికి వచ్చిన వారికి ఉచితంగా అడ్మిషన్ చేసి ఉచితంగా ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉచిత క్యాంపు నిర్వహించిన మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, డాక్టర్. మూర్తి, డాక్టర్. మోనీషా, డాక్టర్. సంధ్య, ఆప్తోమెట్రిస్ట్ మహేష్ కుమార్, నర్సింగ్ సిబ్బంది, క్యాంప్ ఆర్గనైజర్ వెంకట్, గ్రామ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ప్రభుత్వం

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**వికారాబాద్, జూలై 26 (ప్రజా స్వరం):**
అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం బొప్నారం గ్రామానికి చెందిన వెంకటమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2,50,000 విలువ గల ఎల్‌వోసీని శుక్రవారం స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం వెన్నంటి ఉంటుందన్నారు.

**చేవెళ్లలో 96 మందికి...**
ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.37 లక్షల 64,500 విలువ గల ఎల్వోసీలను ఎమ్మెల్యే కాలే యాదయ్య 92 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన పేదలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.



ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

శుక్రవారం, 26 జూలై 2024
www.prajaaswaramdaily.com
2PM

# కార్గిల్ యుద్ధవీరులకు నివాళులు



న్యూఢిల్లీ, జూలై 26 (ప్రజాస్వరం): 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. కార్యక్రమం కోసం ప్రధాని మోదీ కార్గిల్ యుద్ధ స్మారకం వద్దకు చేరుకుని, 1999లో భారత్–పాకిస్థాన్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్ పై నిప్పులు చెరిగారు. పాకిస్థాన్ గతంలో భారత్ ను ఓడించేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఓటమిని చవిచూడాల్సి వచ్చిందన్నారు. కానీ పాకిస్థాన్ తన చరిత్ర నుంచి ఏమీ నేర్చుకోలేదని తెలిపారు. మరోవైపు, పార్లమెంటులో కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు ఎంపీలు నివాళులర్పించారు. ముందుగా పార్లమెంట్ స్పీకర్ అమరవీరుల గురించి ప్రసంగించారు. అనంతరం ఎంపీలంతా మౌనం పాటించారు. అంతకుముందు ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్, ద్రాస్ లోని కార్గిల్ యుద్ధస్మారకం వద్ద చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ నివాళి అర్పించారు.

### యుద్ధ వీరులను స్మరిస్తూ బండి సంజయ్ ట్వీట్

భారతదేశ శౌర్య పరాక్రమాలకు పట్టం కట్టిన వీర సైనికుల ధైర్య సాహసాలకు ప్రతిరూపం కార్గిల్ యుద్ధం అని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కార్గిల్ 25వ విజయ దివస్ సందర్భంగా శుక్రవారం అమర జవానులకు నివాళులు అర్పిస్తూ ట్వీట్ చేశారు. ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ సైనికులను నిలువరించిన వీర జవానుల త్యాగం అజరామరం, అనన్య సామాన్యం, అనితర సాధ్యం అని అన్నారు. అంతే కాకుండా ఆనాటి వీర సైనికుల స్ఫూర్తి, నేటి తరానికి వెలుగుల దారిని చూపే దీప్తియై నడిపిస్తున్న ఆ వీరోచిత ఘట్టాలను నిత్యం స్మరించుకుంటూ.. కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీర సైనికులకు " కార్గిల్ విజయ్ దివస్ " సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అని ట్విట్టర్ వేదికగా తెలిపారు.



# ఆగస్టు 2 డెడ్‌లైన్..

## అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు గడువునిస్తున్నాం

## 50 వేల మంది రైతులతో వచ్చి పంపులు ఆన్ చేస్తాం

## లిఫ్టింగ్ ప్రారంభిస్తే 18 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చు

## నీళ్లు నింపితే వారి మాటలు అబద్ధమని తేలుతుందని జంకుతున్నారు

### ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూలై 26 (ప్రజాస్వరం) : అగస్టు 2వ తేదీలోపు కాళేశ్వరం పంప్ హౌస్ లు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్ట్ గుండె లాంటిందని, రాష్ట్రంలో కరువు అనే మాట వినపడకుండా ముందు చూపుతో కేసీఆర్ కాళేశ్వరం నిర్మించారన్నారు. కాళేశ్వరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, చిన్న సమస్య తలెత్తితే ప్రాజెక్ట్ పై విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందం కాళేశ్వరం పర్యటనకు వెళ్లింది. నేడు ఉదయం కన్నెపల్లి పంప్ హౌస్ పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయనంత గొప్పగా ముందు చూపుతో కాళేశ్వరంను కేసీఆర్ నిర్మించారు. బహుళార్థ ప్రయోజనాల లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. అత్యంత ఎత్తైన 618 అడుగుల కొండపోచమ్మ సాగర్ వరకు నీరు వెళ్లే విధంగా డిజైన్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణకు కామధేనువు లాంటిది. ఎగువ గోదావరి నుంచి దిగువన ఉన్న కాళేశ్వరం వరకు పరిశీలించాము. కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేయవచ్చా అధికారులను అడిగి తెలుసుకున్నాం. రోజుకు మూడు టీఎంసీల నీటిని ఎత్తి పోసుకోవచ్చు. నీరు ఉంది కానీ లిఫ్ట్ చేసేందుకు రాజకీయ సంకల్పం లేకపోవడం వల్ల జరగడం లేదు' అని అన్నారు. 'కేసీఆర్‌ని బద్నామ్ చేసేందుకు ఈ ప్రభుత్వం ఇదంతా చేస్తుంది. ఇక్కడ నుంచి లిఫ్టింగ్ ప్రారంభిస్తే 18 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వవచ్చు. నీళ్లు నింపితే కాంగ్రెస్ పార్టీ మాటలు అబద్ధం అని తేలుతుందని తేలుకుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారు. ఎన్డీఎస్ కాళేశ్వరం రాకుండానే రిపోర్టు ఇచ్చింది. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ కలిసి తప్పుడు రిపోట్లులు ఇచ్చేలా చేశారు. పోలవరం కొట్టుకుపోతే ఇప్పటి వరకు ఎన్డీఎస్ రిపోర్ట్ ఇవ్వలేదు. కాళేశ్వరంలో మాత్రం ఒక్కరోజులో ఇచ్చారు' అని అన్నారు. పంపులు ప్రారంభించండి రాజకీయాలు మానండి. అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు గడువునిస్తున్నాం. అగస్టు 2వ తేదీ లోపు పంపులు ప్రారంభించకపోతే.. 50 వేల మంది రైతులతో వచ్చి పంపులు ఆన్ చేస్తాం. అని స్పష్టం చేశారు.

# కవిత కస్టడీ పొడిగింపు

హైదరాబాద్, జూలై 26 (ప్రజాస్వరం) : ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వారు దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వీరి రిమాండ్‌ను ఈ నెల 31 వరకు పొడిగించింది. మరోవైపు సీబీఐ దాఖలు చేసిన కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కావేరీ బవేజా గురువారం రాత్రి రిమాండ్‌ను ఆగస్టు 8 వరకు పొడిగించారు. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు. కవితపై చార్జిషీటులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. మద్యం పాలసీ రూపకల్పనలో ప్రధాన సూత్రధారి కవిత అని సీబీఐ పేర్కొంది. మద్యం వ్యాపారులకు అనుకూలంగా మద్యం పాలసీ తయారీ... అందుకు సౌత్ గ్రూప్ నుంచి పెద్ద ఎత్తున విరాళాలు అందాయి. రూ. 100 కోట్ల ముడుపులు సేకరించి విజయ్ నాయర్ ద్వారా ఆమ్ ఆద్మీ పార్టీలో చేరడంలో కవిత సూత్రధారి అని సీబీఐ చెబుతోంది. కవిత కోసం బుచ్చిబాబు, అభిషేక్ బోయిన్ పల్లి, అరుణ్ పిళ్లై, అశోక్ కౌశిక్ పనిచేశారని సీబీఐ చెబుతోంది. మద్యం వ్యాపారంలో భాగస్వామ్యం కోసం కవితకు మాగుంట రాఘవ, వెనక శరత్‌రెడ్డి డబ్బులు సమకూర్చినట్లు సమాచారం. మద్యం వ్యాపారం పేరుతో వసూలు చేసిన సొమ్మును హవాలా ద్వారా గోవా ఎన్నికల్లో ఖర్చు చేసినట్లు సీబీఐ ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇక లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కవితను దర్యాప్తు సంస్థ ఏప్రిల్ 11న అరెస్టు చేసింది. మూడు రోజుల సీబీఐ కస్టడీ అనంతరం ఏప్రిల్ 15 నుంచి జుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తీహార్ జైలులో ఉన్నారు.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. జూలై 1న ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలకు ఢిల్లీ రూస్ అవెన్యూ కోర్టు మరోసారి జ్యుడీషియల్ కస్టడీని పొడిగించింది.



# బీజేపీ వైపు బీఆర్ఎస్ అడుగులు

### మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జూలై 25 (ప్రజాస్వరం): బీజేపీ వైపు బీఆర్ఎస్ అడుగులు పడుతున్నాయని, అందుకే కేంద్ర బడ్జెట్ పై కేసీఆర్ నోరు మెదపడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌పై గగ్గోలు పెడుతున్న కేసీఆర్ కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ, బీహార్‌లలో అధికార పార్టీలు ఎన్డీయేకు మద్దతు ఇచ్చినందుకే భారీగా నిధులు కేటాయించారన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయానికి నిరసనగా తాము నీతి అయోగ్ మీటింగ్‌కు వెళ్లబోమని అసెంబ్లీలోనే తేల్చి చెప్పామని.. కేసీఆర్ ఎందుకు మౌనం వహిస్తున్నారని ఫైర్ అయ్యారు. వ్యవసాయ రంగానికే రూ.73 వేల కోట్లు బడ్జెట్‌లో తాము ఉంచామని అయినా బీఆర్ఎస్ నేతలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు. కేవలం 6 నెలల కోసమే తమ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తాన్ని బడ్జెట్‌లో పెట్టిందని.. చెప్పిన పథకాలతో పాటు కొత్త వాటిని కూడా తమ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం రూ. 6,71357 కోట్ల రూపాయలతో అప్పుల రాష్ట్రంగా అప్పగించిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులు,వడ్డీ కలిపి 42 వేల కోట్లు చెల్లించామన్నారు.

# శామీర్‌పేటలో కారు బీభత్సం

### ఇద్దరు మృత్యువాత

హైదరాబాద్, జూలై 26 (ప్రజాస్వరం) : హైదరాబాద్ శామీర్ పేటలో కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఇద్దరు మృత్యువాత పడ్డారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్నోవా కారు అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీకొట్టబోయి పక్కరోడ్డులో బోల్తా కొట్టింది. దీంతో ఇన్నోవా కారులో ఉన్న ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. ప్రమాదంలో ఎదురుగా వచ్చిన ఇన్నోవాను తప్పించబోయిన ప్రైవేట్ బస్సు రోడ్డు పక్కకు దూసుకుపోయింది. కారు అతి వేగంగా నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్పారు.





# నిరుద్యోగులు.. నిరసనలు వద్దు..

# అన్నగా అండగా ఉంటా

### 90 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామక పత్రాలు

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 26 (ప్రజాస్వరం) : తెలంగాణ ఏర్పాటుకు నిరుద్యోగ సమస్యే అత్యంత కీలకంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని వట్టినాగులపల్లిలో నిర్వహించిన అగ్నిమాపక శాఖ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో భర్తీ అయిన 483 మంది ఫైర్‌మెన్ అభ్యర్థులకు శిక్షణ పూర్తి అయ్యింది. వారు నేడు పాసింగ్ ఔట్ పరేడ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లు నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి కోసం ఎదురు చూశారన్నారు. కాంగ్రెస్ హయాంలో 90 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. బడ్జెట్‌లో విద్య, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నట్లు రేవంత్‌రెడ్డి చెప్పారు. "ప్రజల ఆలోచనలు వినడం మా ప్రభుత్వ విధానం. బడ్జెట్‌లో విద్య, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చాం. పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం. వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టాం. నిరుద్యోగులు నిరసనలు, ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదు. మంత్రులు, ఉన్నతాధికారులను కలవండి.. మీ అన్నగా మీకోసం నేను అండగా ఉంటా. గ్రామాల్లో యువకులు దయచేసి మీకు రెక్కలు వచ్చాక.. కుటుంబాన్ని విడిచి వెళ్లవద్దని కోరుతున్నాను. తల్లిదండ్రులను సరిగా చూసుకోండి' అన్నారు.